నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
1
గురువారం | ఫిబ్రవరి 7, 2024 | www.navatelangana.com

డబ్బాను తొలగించండి



మిడ్జిల్ : మండల కేంద్రంలోని దళిత కాలనీకి వెళ్లే రహదారికి కిరాణం డబ్బాను రహదారిపై వేయడంతో ఇండ్లలకు వెళ్లడానికి రహదారి లేక ఇబ్బంది పడుతున్నామని పంచాయతీ కార్యదర్శికి సాయన్నకు మాజీ వార్డు సభ్యురాలు చంద్రకళ ,కాలనీవాసులు కృష్ణయ్య ,వెంకటయ్య ,మంగమ్మ ,జంగమ్మ ,వెంకటమ్మ ,అలివేల ,లక్ష్మయ్య రాణీ, సైదమ్మ , ఫిర్యాదు చేశారు. సిసి రోడ్డు వేయడానికి నిధులు మంజూరైనావని వెంటనే అధికారులు స్పందించి రహదారికి అడ్డంగా వేసిన డబ్బాను తొలగించాలని కోరారు. గతంలో రహదారికి అడ్డం వేసిన డబ్బాను తొలగించాలని ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని తెలిపారు. రహదారులు ,ప్రభుత్వ స్థలాలు ఆక్రమించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

వ్యక్తిగత మరుగుదొడ్ల పరిశీలన



బాలానగర్ : ఇంటింటికీ మరిగిదొడ్డి , ఇంకుడు గుంత ఉండాలని గతంలో ఏర్పాటు చేసిన వ్యక్తిగత మరుగుదొడ్లను బుధవారం జిల్లా పరిషత్ సీఈవోతో పాటు మండల అభివృద్ధి అధికారి శరత్ చంద్రబాబు ,బాలానగర్, చిన్న రేవెల్లి , గౌతపూర్, నేరళ్లపల్లి పలు గ్రామాలలో పరిశీలించారు. అందరికీ బిల్లులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. నిర్మించుకోని వారు ఉంటే మళ్లీ నిర్మించుకోవాల్సిందిగా కోరారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

- అధ్యక్షుడిగా మంజూరు అలీ,
- ప్రధాన కార్యదర్శిగా ఎంఏ. ఖయ్యుం



మహబూబ్ నగర్ : తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఉద్యోగుల సర్వీస్ సంఘం (టీఎస్ మిసా) మహబూబ్ నగర్ జిల్లాశాఖ నూతన కార్యవర్గాన్ని మంగళవారం రాత్రి జిల్లా కేంద్రంలో ఎన్నుకున్నారు. రాష్ట్ర ప్రతినిధులు గౌస్ మొహియొద్దీన్, డాక్టర్ మక్బూల్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా మంజూర్‌అలీ, ప్రధాన కార్యదర్శిగా ఎంఎ. ఖయ్యుం, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మహ్మద్ ఫరీదుద్దీన్, అదనపు ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ మక్సూద్, కోశాధికారిగా అబ్దుల్ హాజీ, ఉపాధ్యక్షులుగా అబ్దుల్ ఖాదర్, షౌకత్‌అలీ, అహ్మద్ ఖాన్, సలీంఖాన్, ఏఎస్.హీరాం, సాలేహబేగం, సంయుక్త కార్యదర్శులుగా అబ్దుల్ రహీం, మహ్మద్ హాది, మహ్మద్ యూనుస్, హనీఫ్ ఖాన్, ఇనాయతుల్లా, నస్రీన్ సుల్తాన్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఎంఎ. రవూఫ్, ఇలియాజ్, ఎంఎ.సలీం, ఎజాజ్ అహ్మద్, రియాజ్, మహిళా కార్యదర్శిగా నూర్జహా బేగంలను ఎన్నుకున్నారు. నూతన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ మైనార్టీ ఉద్యోగుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తామని తెలిపారు.

విద్య, వైద్యం, ఉపాధి రంగాల అభివృద్ధే ధ్యేయం

- రాష్ట్ర ముఖ్యమంత్రి వేముల రేవంత్‌రెడ్డి
- ముఖ్యమంత్రి విన్నవించుకున్న ఎమ్మెల్యేలు

మహబూబ్ నగర్ : నల్లమల్ల బిడ్డగా రైతు కుటుంబం వ్యక్తిగా జెడ్పీటీసీ నుంచి ముఖ్యమంత్రి వరకు అవకాశం కల్పించిన జిల్లా ప్రజల రుణం తీర్చుకునేందుకు ఉమ్మడి జిల్లాలోని 14 నియోజకవర్గాలలో విద్యా ,వైద్యం, ఉపాధి రంగాలలో అభివృద్ధి ద్యేయంగా పనిచేస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి వేముల రేవంత్ రెడ్డి జిల్లా ఎమ్మెల్యేలకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి జిల్లాలో చేపట్టిన న్యాయ యాత్ర ముగింపు ప్రజా దీవెన సభను ఎంవీ ఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేశారు. దేవరకద్ర శాసన సభ్యులు పార్టీ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యమంత్రి ముందు మహబూబ్ నగర్ శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల అనిరుద్ రెడ్డి షాద్నగర్ ఇల్లపల్లి శంకర్, మక్తల్ ఒకటి శ్రీహరి, నారాయణపేట పర్ణిక రెడ్డి శాసనసభ్యులు మాట్లాడుతూ గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని ముఖ్యమంత్రికి వివరించారు. ఈ ప్రాంత బిడ్డ ముఖ్యమంత్రి అవ్వడంతో జిల్లా ప్రజలలో కోటి ఆశలు రేకెత్తించాయని





ముఖ్యమంత్రి పై విశ్వాసం నమ్మకం పెరిగిందని వారు వివరించారు. కల్వకుర్తి పాలమూరు రంగారెడ్డి భీమా కోయిల్ సాగర్ మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయించి వేగంగా పనులు పూర్తి చేసే విధంగా సహకరించాలని కోరారు. ఉమ్మడి జిల్లాలు ఒక ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు. 50 వేల ప్రజలు కూర్చుని ఈ మైదానం సాయంత్రం 5 గంటల 30 నిమిషాల వరకు ఖాళీ కుర్చీలో కనిపించాయి. ముఖ్యమంత్రి రావడానికి అర్ధగంట ముందే మైదానం పార్టీ కార్యకర్తలు ప్రజలతో కిటకిటలాడింది. మూడు గంటలపాటు మంత్రుల ఉపన్యాసాలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపన్యాసం కోసం ప్రజలు కూర్చున్న చోట నుంచి కదలక పోవడం ఒక విశేషం. ముఖ్యమంత్రి ఉపన్యాసంతో గత ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఏ రకంగా అమలు చేస్తుందో ప్రజలకు వివరించారు. ఆయన స్పీచ్ తో పార్టీ శ్రేణులు యువత ఈలల కొడుతూ నినాదాలతో మైదానం ఓరెత్తింది. ఈ సభ విజయవంతం తో వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒక సవాలుగా తీసుకొని పనిచేయాలని ముఖ్యమంత్రి పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. పరోక్షంగా నిరంతరం ప్రజలలో శాసనసభ్యులు ఉండాలని హెచ్చరించారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి దామోదర్ రాజనర్సింహ జూపల్లి కృష్ణారావు ముఖ్యమంత్రిని పొగడ్తలతో ముంచత్తారు.

పాలమూరు ప్రజా దీవెన సభకు ..
బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు



రాజాపూర్ : పాలమూరు ప్రజా దీవెన సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ముఖ్య కూడలి నుంచి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో బయలుదేరారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి చేపట్టిన పాలమూరు న్యాయాయాత్ర ముగింపు సందర్భంగా పాలమూరు న్యాయసభ సాయంత్రం 4 గంటలకు ఎంవీఎస్ కాలేజీ గ్రౌండ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు , మహిళలు, ఎన్ఎస్‌యూఐ నాయకులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో బయలుదేరారు.

దేశ సంపదను ధనికులకు దోచిపెడుతున్న మోడీ ప్రభుత్వం

- సీపీఐ నారాయణపేట జిల్లా కార్యదర్శి కొండన్న



మరికల్ : భారతదేశ జాతీయ సంపదను మొత్తం పెట్టుబడిదారులకు , ధనికుల కు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దోచిపెడుతున్నదని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ నారాయణపేట జిల్లా కార్యదర్శి కొండన్న విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలకు 7 దశాబ్దాలకు పైగా విశిష్టమైన సేవలందిస్తున్న జాతి నవరత్న కంపెనీలను కూడా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ స్నేహితులైన అదాని , అంబానీ లకు దోచుపెడుతున్నదని , ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మాట నీటి మూటలుగా మార్చి నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నదని ఆరోపించారు. భక్తి పేరుతో, మతం పేరుతో మతోన్మాద ంతో దళి తులపై , ఆదివాసీలపై , బీసీలూ మైనారిటీలపై దాడులు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని , డాక్టర్ బి.ఆర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ హక్కులు పేద వర్గానికి అందకుండా ధనికులకు పెట్టుబడిదారులకు మాత్రమే ఉపయోగపడే విధానాలను అమలు చేస్తూ , ప్రపంచం లో గొప్ప శాంతి కాముక దేశంగా పేరు ఉన్న మన భారతదేశ పరువు ప్రతిష్టను ప్రపంచంలో మట్టి లో కలుపుతున్నారని ఆయన అన్నారు.భారతీయ ధనికులు దేశ ప్రజలను దోచుకుని స్విస్ బ్యాంకుల్లో దాచుకున్న దేశ సంపద అయిన నల్లధనాన్ని వెలికి తీసి దేశానికి తెచ్చి ప్రతి భారతీయుని అకౌంట్లల్లో 15 లక్షల రూపాయలు జమ చేస్తామన్న మాట మోడీ ప్రభుత్వం మరిచిపోయిందని , ఏటా రెండు కోట్ల ఉద్యోగాల మాట నీటి మూట అయిందని , గ్రామీణ , వ్యవసాయ , ఉపాధి హామీ కూలీలతో పాటు దేశ వ్యాప్తంగా ఉన్న రూ.50 కోట్ల మందికి పైగా అసంఘటితరంగా కార్మికులూ , పేదలూ రోజుకు 25 రూపాయల కనీస తిండి కూడా తినలేని దుస్థితికి భారతదేశాన్ని నెట్టివేశారని ప్రపంచ సర్వేలు ఘోషిస్తున్నాయని ఆయన అన్నారు. మరోపక్క ధనికులు అదానీ అంబానీ లాంటి వాళ్ళ లక్షల కోట్ల రూపాయలు బ్యాంకుల రుణాలనూ మాఫీ చేస్తూ పేదలు, రైతాంగం కి ఏ విధమైన ప్రయోజనాలు చేయకుండా మాయమాటలతో గత పది సంవత్సరాలుగా పాలన చేస్తున్నారని కొండన్న ఆరో పించారు. ఇప్పటికైనా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 2014 2019 సాధారణ ఎన్నికల్లో దేశ ప్రజలకు ఇచ్చిన హామీలను ఇప్పటికైనా అమలు చేయాలని డాక్టర్ భీమ్‌రావు బాబాసాహెబ్ అంబే ద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని గౌరవించి దళి తులు ఆదివాసీలు వెనుకబడిన తరగతుల పై చేస్తున్న దాడులను నివారించి , ప్రజాస్వామిక పరిపాలన కొనసాగించాలని కొండన్న హితవు పలికారు. గురువారం 7న ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ పార్లమెంటరీ స్థాయి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడమైనదని ఈ సమావేశానికి పార్టీ నాయ కులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ నారాయణపేట జిల్లా సమితి సభ్యులు వెంకటేష్ ,సిపిఐ మరికల్ మండల కార్యదర్శి రాము ,దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పిఎస్) జిల్లా నాయకులు దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్జీటీ బేసిక్ పే పెంచాలి : పీఆర్టీయూ




మహమ్మదాబాద్: రాష్ట్రంలో ఉన్నటువంటి సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులు బేసిక్ పే పెంచాలని పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ భూషణ్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రామ్ చందర్‌రాథోడ్ లు అన్నారు. బుధవారం విలేకరులతో వారు మాట్లాడుతూ. రాష్ట్రంలో ఉన్న స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు,సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు బేసిక్ పే వ్యత్యాసం ఉన్నదని, ఈ వ్యత్యాసం తగ్గించి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు బేసిక్ పే పెంచాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు సెలవు దినాలు సంవత్సరానికి 6 నుంచి 12 కు పెంచాలని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చనిపోతే అంత్యక్రియలకు ఇచ్చే డబ్బులు రూ.20వేల నుంచి 50 వేల వరకు పెంచాలని డిమాండ్ చేశారు.

గుండాల హుండీ లెక్కింపు..

వెల్దండ : మండల పరిధిలోని గుండాల అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయం లో బ్రహ్మోత్సవాలకు ముందు మంగళవారం హుండీ లెక్కించారు. 14/03/2023 నుంచి 06/03/2024 వరకు సంబంధించిన ఆలయ హుండీలను అధికారులు , పూజారుల ఆధ్వర్యంలో లెక్కించారు. హుండీలో రూ . 78,594 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు బాలస్వామి , కృష్ణయ్య , నరహరి , సంతోష్ , సురేష్ తదితరులు ఉన్నారు.



విద్యార్థులే..ఉపాధ్యాయులైన వేళ



మిడ్జిల్ : మండలంలోని వేముల యూపీఎస్ పాఠశాల విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులై తోటి విద్యా ర్థులకు విద్యాబోధ చేశారు. కలెక్టర్‌గా రిత్విక్, అర్జెండు గా సిద్ధార్థ , డీఈఓగా శ్రీజ, ఎంఈఓగా రేణుక , హెచ్‌ఎంగా ప్ర వంతి బాధ్యతలు నిర్వహి ంచారు. ఒక్కరోజు ఉపాధ్యాయులుగా విద్యా బోధన చేయడం ఎంతో సంతో షంగా ఉందని విద్యార్థులు పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, తోటి విద్యార్థులకు విద్యాబోధన చేయడం ద్వారా ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రధానోపాధ్యాయులు వసంత్ కుమార్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం కవిత, సందీప్, రీనా తదితరులు పాల్గొన్నారు.

రేపు మహిళలకు ఖో ఖో పోటీలు

మక్తల్ : మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్క రించుకొని ,ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ మక్తల్ వారి ఆధ్వర్యంలో ఈనెల 8న శుక్రవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ఓపెన్ టు ఆల్ మహిళలకు, ఖో ఖో పోటీలను సాయి జ్యోతి ఉన్నత పాఠశాల మక్తల్ సంగబండ రోడ్డులో నిర్వహిస్తున్నామని ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు విశ్రాంత పీఈటి బి.గోపాలం తెలిపారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ గెలు పొందిన వారికి నగదు బహుమతి తో పాటు మెమెంటోలు, మెడల్స్‌ను అంద జేయనున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొను క్రీడాకారిణులకు మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఓడిన జట్లకు కూడా బహుమతులను అందజేస్తామని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొను జట్ల వివరాలను ఈ నెల 7 తేదీ లోగా తెలియజేయాలని ఆయన కోరారు. అలాగే మహిళలను సన్మానిస్తున్నట్లు పేర్కొన్నారు . ఈ ఖో ఖో పోటీలు పీఈటీలు బీ.రూప, పీ.సౌమ్య, స్వరూప, ఎం. రాజేశ్వరి, ఎ. శ్రీవాణి, మీనా కుమారి, స్వప్న, బీ.పుష్ప ఆధ్వర్యంలో జరుగుతాయని తెలిపారు.

మండల స్థాయి డ్రాయింగ్ కాంపిటేషన్



రాజాపూర్ : మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు ఇంటర్నేషనల్ డెమోక్రసీ అనే అంశంపై డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎస్ ఆనంద్ కుమార్, ఉపాధ్యాయ బృందం, 14 మంది మహిళా ఉపా ధ్యాయులు పాల్గొన్నారు. మొదటి బహుమతి సుజాత జూనియర్ హిందీ పండిట్ రాజాపూర్, రెండో బహుమతి బి ప్రవీణ యూపీఎస్ కుచర్కల్, మూ డవ బహుమతి పద్మావతి స్కూల్ అసిస్టెంట్ సోషల్ జెడ్పీహెచ్ఎస్ రాజాపూర్‌లు గెలుపొందారు. వీరిని ప్రధానోపాధ్యాయులు అభినందించారు. మొదటి, రెండో స్థానంలో గెలుపొందిన వారు జిల్లా స్థాయిలో పాల్గొంటున్నట్లు తెలిపారు.

ముఖ్యమంత్రికి వినతి

మహబూబ్‌నగర్ : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటిసారి జిల్లాకు వచ్చిన సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సమస్యలతో కూడిన వినతి పత్రం అందించారు. ఎం వీ ఎస్ డిగ్రీ కళాశాల దగ్గర ముఖ్యమంత్రి కలసి పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రాములు జిల్లా కార్యవర్గ సభ్యులు కే గోపాల్ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని వేగంగా పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టు కింద నష్టపోయిన నిర్వాసితులకు చట్టం ప్రకారం న్యాయం చేయాలని కోరారు. రైతు లకు అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలి
- రక్షణ వ్యవస్థ మరింత పటిష్టం కావాలి
- బాదితురాలికి రక్షణ వ్యవస్థ భరోసా కల్పించాలి
- ఆర్టీసీ ఆర్ఎం, మహబూబ్‌నగర్ రీజియన్

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

రాతియుగం నుంచి రాకెట్ యుగం దాకా సమాజంలో మహిళలదే కీలక పాత్ర. కుటుంబానికి మహిళలు గుడిసెకు ఉండే నిట్టాడు లాంటివారు. మహిళలు లేనిదే కుటుంబం ఆరోగ్యదాయకంగా ఉండలేదు. అన్ని బాద్యతలు మోసే మహిళలు ఆరోగ్యవంతంగా ఉండాలి. అప్పుడే వృత్తిపరంగా ఎదుగుతారు. సమాజంలో మహిళలకు రక్షణ మరింత పెరగాల్సి ఉంది. బాదితురాలికి భరోసా కల్పించడంతో వేగం పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నవతెలంగాణ : సమాజంలో మహిళలు వారి పురోగతి పట్ల మీ అభిప్రాయం ఏమిటి.

ఆర్ఎం : సమాజంలో మహిళలు సగబాగం. వారు లేదో సంపూర్ణమైన సమాజం అనబడదు.సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళలు ఆరోగ్యపరంగా అనేక జాగ్రతలు తీసుకోవాల్సి ఉంది. అధికారులుగా క్లర్కులు, సూపవ్‌వైజర్లు, చివరికి సెక్యూరిటీగార్డులుగా కూడా విధులు (ర్వహిస్తున్నారు. కండక్టర్లుగా పురుష ఉద్యోగులతో సమానంగా పనిచేస్తూ శబాష్ అనిపించుకుంటున్నారు.

నవతెలంగాణ : మహిళల ఆరోగ్య పరిరక్షణ పట్ల మీరు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు.

ఆర్ఎం : ముఖ్యంగా మహిళలకు 17 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నాం. గ్రాండ్ హెల్త్ చాలెంజ్‌లో బాగంగా పరీక్షలు నరిక్షహించి వీరిని కొన్ని విబాగాలుగా గుర్తించి వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచేలా చర్యలు తీసుకుంటున్నాం. ఎ పరిధిలో ఆరోగ్యవంతమైన మహిళలు వస్తారు. బి లో పర్వా లేదు. సిలో ఆవరేజ్‌గా ఉన్నట్లుగా డి అయితే డేంజర్ జోన్‌లో ఇ అయితే వెరీ డెంజర్ జోన్ అన్నట్లుగా గుర్తించి వారి ఆరోగ్య పరిరక్షణ కోసం శ్రద్ధ వహించేలా చర్యలు తీసుకుంటున్నాం. హెల్త్ వలంటీర్స్ ద్వారా వారికి మందులు అందేలా చూస్తున్నాం. భోజనం మందులు క్రమం తప్పకుండా వాడి ఆరోగ్యవంతమైన మహిళలుగా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

నవతెలంగాణ : ఆర్టీసీలో మహిళలకు అధిక పనిబారం మోపుతున్నారనే విమర్శలు వస్తున్నాయి కదా...



ఆర్ఎం : మహిళా కండక్టర్లను సాయంకాలం 8 గంటల లోపే విధులు పూర్తయ్యేలా చర్యలు తీసుక(ంటున్నాం. 9 డిపోల పరిధిలో ఐదు మంది డిఎంలు మహిళా అధికారులే ఉన్నారు. మహబూబ్‌నగర్, నారాయణపేట, షాద్‌నగర్, గద్వాల, కల్వకుర్తి డిపోల పరిధిలో మహిళా అధికారులే డిఎంలుగా ప(చేస్తున్నారు. మేకా(కల్ డిప్యూటీ ఆర్ఎంగా శ్యాము ఉన్నారు.

నవతెలంగాణ : మహిళా దినోత్సవం సందర్భంగా మీర ఎటువంటి కార్యక్రమాలు చేస్తున్నారు.

ఆర్ఎం : మహిళా దినోత్సవం సందర్భంగా మేము డిపోలో విధుల్లో మంచి ప్రతిభ కనబరిచిన ఉద్యోగులక(సన్మాణంతో పాటు పూల బొక్కెలతో గౌరవించబోతున్నాం. మహిళా కండక్టర్లక(ఎటువంటి వేదింపులు లేక(ండా చర్యలు తీసుక(ంటున్నాం. ఆర్టీసీలో మహిళలకు ఉచితంగా ప్రయణ సౌకర్యం కల్పించి గౌరవిస్తున్నాం. డిపోలలో రీజియన్ పరిధిలో విశ్రాంతి గదుల కోసం ప్రతిపాధనలు పంపాం. మంజూరు కాగానే ఎటువంటి అసౌకర్యాలు లేక(ండా చర్యల తీసుక(ంటాం. ఔట్‌సోర్సింగ్ కింద అన్ని డిపోల పరిధిలో 20 మంది సిబ్బంది(తీసుకోబోతున్నాం.

నవతెలంగాణ : మహిళలకు రక్షణ ఏమేరకు కల్పిస్తున్నారు.

ఆర్ఎం : రక్షణ అనేది మహిళలకు తప్పనిసరిగా అవసరం. ముఖ్యంగా కుటుంబంలో పిల్లలను సభ్యతగా పెంచాలి. అక్కడి నుండే రక్షణ మొదలవ్వాలి. పిల్లల పెంపకంలో సైతం మన సాంప్రదాయాలను చెప్పాలి. ఆడపిల్లలను గౌరవించాలన్న బావన వారిలో కల్గించాలి. ముఖ్యంగా పోలీసు వ్యవస్త షీ టీమ్స్ ద్వారా వేదింపులను (ఉవరించడం బాగానే ఉంది. ఇంకా ప్రత్యేక యాప్ పెట్టి బాదితురాల ఎక్కడ ఉంది. వేదిస్తున్న ప్రాంతం ఏది తధితర సమాచారం (మిషాల్లో స్టేషన్‌క(రావాలి. అప్పుడే వేదింపులు ఆగిపోతాయి.

నవతెలంగాణ : రక్షణ వ్యవస్థ బాగానే ఉంది కదా..

ఆర్ఎం : బాగానే ఉంది. ముఖ్యంగా రక్షణ వ్యవస్త మరింత స్పీడ్‌గా ఉండాలి. అప్పుడే ఘోరాలు ఆగిపోతాయి.

నవతెలంగాణ : మహిళలకు మీరిచ్చే సూచనలు ఏమిటి..?

ఆర్ఎం : మహిళలు బాగా చదవాలి. ఉత్తమ స్తాయిలో చదివి ఉన్నత పదవులు ఉద్యోగాలు పొందాలి. సొంత కాళ్లమీద (లబడిన నాడే వేదింపులు ఆగిపోతాయి.వృత్తిలో నైపుణ్యం పెరగాలి. ఆరోగ్యం మీద దృష్టి పెట్టాలి. అలాగయితేనే సమాజం ఆరోగ్యదాయకంగా ఉంటుంది చెప్పవచ్చు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
గురువారం | మార్చి 07, 2024 | www.navatelangana.com

సభ్యత్వ నమోదు ప్రారంభం



నవ తెలంగాణ- ఆత్మకూరు

అమరచింత మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఏఐకేఎస్ సమావేశం నిర్వహించి సభ్యత్వం చేయించారు. ఈ సందర్భంగా ఏఐకేఎస్ వనపర్తి జిల్లా కోశాధికారి బి.వెంకటేష్ మాట్లాడుతూ రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని అలాగే ఢిల్లీలో జరుగుతున్న రైతు ఉద్యమం సమస్యలు పరిష్కారం చేయాలని వేసవి కాలంలో వేసిన వరి పంటలు నీళ్ల లేక ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని, రైతు ఉద్యమంలో చనిపోయిన రైతు కుటుంబాలను ఆదుకోవాలని ఇసుక రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శివ, తిరుపతి , నాగరాజ్, శ్రీకాంత్, రాజు, రాజశేఖర్ , రవి, వెంకటేష్, ముని తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ నూతన గృహ ప్రవేశానికి ఎంపిపి హాజరు



నవతెలంగాణ- మదనాపురం

మదనాపురం మండలం నుండి ఎంపీడీఓగా విధులు చేపట్టి ఇటీవల నాగర్‌కర్నూల్ జిల్లాకు బదిలీ అయిన మండల అభివృద్ధి అధికారి నాగేంద ర్ గృహ ప్రవేశానికి ఎంపీపీ జన్ను పద్మావతమ్మ వెంకట్ నారాయణ బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్త ఇంటిలో పూజలు చేపట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం మండలంలో అందరి పట్ల సన్నిహితంగా మెలిగిన ఎంపీడీఓ నాగేందర్ ఆత్మీయతను కొనియాడారు. కార్యక్రమంలో మండల నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

నవతెలంగాణ - వీపనగండ్ల

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని తహసీల్దార్ వరలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని నాలుగవ అంగన్వాడీ కేంద్రాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ కొంతమంది మహిళలు విద్యా వైద్య రాజకీయ రంగాలలో పురుషులతో సమానంగా పాత్ర పోషిస్తున్నారన్నారు. కానీ అక్కడక్కడ మహిళలపై దాడులు అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. అనంతరం మహిళలను శాలువాతో ఘనంగా సన్మానించా రు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ లక్ష్మీనారాయణ, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజుల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరమ్మ, మహిళా సంఘం నాయకురాలు ఎల్లమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు సుగుణ బాయ్, కమల, ఎల్లమ్మ సువర్ణ, మహేశ్వరి పాల్గొన్నారు

నర్సరీని పరిశీలన



నవ తెలంగాణ - వీపనగండ్ల

మండల పరిధిలోని రంగవరం గ్రామాల్లో నర్సరీని గ్రామ స్పెషల్ అధికారి ఎంపీడీవో శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం చేయకుండా లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు పెంచాలన్నారు. మొక్కలు ఎండిపోకుండా నీళ్ల పోస్తుండాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం గ్రామపంచాయతీ సందర్శించి రికార్డులను పరిశీలన చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను, త్రాగునీటి వసతి ఎలా ఉంది అని పంచాయతీ సెక్రెటరీ తెలుసుకున్నారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శి బాల శేషు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్‌లో అక్రమాలు : కౌన్సిలర్లు



నవతెలంగాణ - ఆత్మకూరు

అమరచింత మున్సిపాలిటీలో అనేక అక్రమాలు జరిగాయని ఆరుగురు మున్సిపల్ కౌన్సిలర్లు బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ విజయరాములు మాట్లాడుతూ.. అమరచింత మున్సిపాలిటీలో చైర్మన్ మంగమ్మ ఎప్పుడు బిల్లుల గురించి మాట్లాడారు. కౌన్సిలర్లకు సమాచారం లేకుండా ఆమె భర్త అధికారుల అండ దండలతో పనులు చేస్తారని ఆరోపించారు. దాదాపు అమరచింత మున్సిపాలిటీకి వచ్చిన రూ.19కోట్లలో సగానికి పైగా తప్పుడు పద్ధతుల్లో బిల్లులు చేసుకున్నారని, ఇట్టి విషయంపై సరైన ఎంపీలు చూపించడం లేదని, ఇట్టి విషయంపై ఇదివరకు బడ్జెట్ సమావేశంలో లెక్కలు అడిగినందున సమావేశాన్ని వాయిదా వేశారని, అదేవిధంగా మున్సిపాలిటీలో మోటార్ రిపేర్లకు, గేటు వాల్ రిపేర్లకు, షెడ్ల నిర్మాణానికి అనేక వాటిలో ఎక్కువ బిల్లులు వేసి బిల్లులు చేసుకున్నట్లు వారు ఆరోపించారు. దాదాపు పది కోట్ల పైన అవినీతి జరిగి ఉంటుందని ఆరోపించారు. త్వరలోనే మరిన్ని విషయాలు తెలియపరుస్తామని పేర్కొన్నారు. సమావేశంలో ఆరుగురు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - వనపర్తి రూరల్

జిల్లా కేంద్రంలోని 11వ వార్డు రాంనగర్ కాలనీకి చెందిన రాములు యాదవ్ బుధవారం మరణించాడు ఈ సమాచారాన్ని అవార్డు కౌన్సిలర్ సుమిత్ర యాదగిరి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి సమాచారం తెలుపగా ఆయన వెంటనే స్పందించి మృతుని కుటుంబానికి దహన సంస్కారాల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ నాయకులు లక్కాకుల సతీష్, పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్‌లకు అందజేశారు. వారు మృతుని కుటుంబాన్ని సందర్శించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని ప్రభుత్వపరంగా వచ్చే అన్నింటిని అందజేస్తుందని వారు తెలిపారు. వీరి వెంట కౌన్సిలర్స్ జయసుధ మధు గౌడ్, బ్రహ్మం మాజీ కౌన్సిలర్ కృష్ణబాబు, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ ఉన్నారు.

స్థానిక సంస్థల శాసన మండలి బరిలో బీఆర్ఎస్

నవ తెలంగాణ : వనపర్తి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల శాసనమండలి బరిలో బీఆర్ఎస్ పోటీ చేస్తుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒకటి, రెండు రోజులలో అభ్యర్థిని పార్టీ ఖరారు చేయనుందని ఆయన తెలిపారు. మొత్తం 1445 మంది ఓటర్లు ఉండగా, బీఆర్ఎస్ తరఫున పార్టీ బీ-ఫారం మీద గెలిచింది. 1006 మంది ఉన్నారన్నారు. వివిధ కారణాల చేత అనర్హత వేటు, మరణించిన వారు పోగా 850 పై చిలుకు ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ వారే ఉన్నారని తెలిపారు. స్థానిక సంస్థల శాసన మండలి ఎన్నికల్లో గెలుపు ఖచ్చితంగా బీఆర్ఎస్ పార్టీదే ఉండబోతుందని పేర్కొన్నారు. పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపు కోసం అందరం కలసికట్టుగా కృషి చేద్దామని కార్యకర్తలకు సూచించారు.

పది పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్





నవతెలంగాణ : వనపర్తి

పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ తెలిపారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ఉండి చదువుతున్న పదో తరగతి విద్యార్థుల పరీక్షల సన్నద్ధతపై షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారులతో అదనపు కలెక్టర్ బుధవారం వెబెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో గతేడాది కంటే ఈసారి ఉత్తీర్ణత శాతం పెరగాలని, వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. విద్యార్థులకు ఇప్పటికే స్టడీ మెటీరియల్ అందిందని, వారికి చదవడంలో ఏవైనా సందేహాలుంటే అధ్యాపకులు నివృత్తి చేయాలని సూచించారు. పరీక్షల్లో అతి ముఖ్యమైన అంశాలపై అధ్యాపకులు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకోవాలన్నారు. అంతే కాకుండా, వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. ఆంగ్లం, హిందీ, గణితంపై విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకోవాలని చెప్పారు. పరీక్షల సమయంలో విద్యార్థుల ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించా రు. ప్రతి ఒక్కరూ చక్కని ఆహార నియమాలు పాటించా లని, ఏవైనా చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు వస్తే వెంటనే వైద్యులను సంప్రదించి జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

సమావేశం లో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నుషిత, ఏఎస్సీడీవో మల్లేషం, సూపరింటెండెంట్, హెడబ్ల్యూవోలు, ట్యూటర్లు పాల్గొన్నారు.

పన్నులు 100 శాతం వసూలు చేయాలి



నవ తెలంగాణ : వనపర్తి

జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో వాణిజ్యపరమైన ఆస్తులకు సంబంధించిన పన్నుల వసూళ్లను వంద శాతం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ తెలిపారు. బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లాలోని మునిసిపల్ కమిషనర్లు, ఇంజనీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అన్ని మున్సిపాలిటీల్లో వాణిజ్య భవనాలు, ఆస్తులను గుర్తించి పన్నుల వసూళ్ల వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. పన్నుల వసూళ్లలో అలసత్వం వహించవద్దని తెలిపారు. వేసవిలో ప్రజలకు తాగునీటికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీటి లభ్యతను నిర్ధారించుకుని అందుకు తగ్గ ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. అంతేకాకుండా, మున్సిపాలిటీలలో బస్టాండ్లు, ఇతర రద్దీ ప్రదేశాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలి టీ పార్కుల్లో పక్షులు, ఇతర మూగ జీవుల కోసం నీటి కుంటల ఏర్పాట్లు చేయాలని సూచించారు. నర్సరీలలో లక్ష్యానికి తగ్గట్లుగా మొక్కల లభ్యతను ఏర్పాటు చేయాలని సూచించారు. రద్దీగా ఉండే ప్రాంతాల్లో అవసరమైన చోట్ల ట్రాఫిక్ లైట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎప్పటికప్పుడు మున్సిపాలిటి వార్డుల్లో ఫాగింగ్ చేయాలని ఆదేశించారు.

సమావేశంలో వనపర్తి మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్ సహా పెబ్బేరు, కొత్తకోట, ఆత్మకూరు, అమరచింత మున్సిపాలిటీల కమిషనర్లు, డీఈలు, ఏఈలు, అధికారులు పాల్గొన్నారు.



ఎల్‌ఆర్‌ఎస్ రద్దు చేయాలని వినతి

నవ తెలంగాణ - వనపర్తి రూరల్

బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు బుధవారం వనపర్తి బీఆర్ఎస్ నాయకులు అసిస్టెంట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పేరుతో ప్రజల నుంచి వేల కోట్ల రూపాయలను దోచుకుంటున్నారని, వెంటనే దీనిని రద్దు చేయాలని వారన్నారు. మొదట ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అందరికీ అందే విధంగా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, కోళ్ల వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, నందిమల్ల అశోక్, కౌన్సిలర్లు పాకనాటి కృష్ణ, పుట్టపాక మహేష్, నాగన్న యాదవ్, భాషా నాయక్, నాయకులు గులాం ఖాదర్ ఖాన్, వీరస్వామి, మంగళం తిరుమల్, బైల్ శీను, ప్రేమనాథ్ రెడ్డి, ఎంపీ గౌస్, రహీం, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లతో మారుతున్న గ్రామాల రూపు రేఖలు



నవతెలంగాణ - మదనాపురం

సీసీ రోడ్లతో మారుతున్న గ్రామాల రూపు రేఖలకు కాంగ్రెస్ హయాంలోనే మహర్దశ వచ్చిందని ఆజ్జకొల్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం పరిధిలోని ఆజ్జకొల్లు గ్రామంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి సహకారంతో అభివృద్ధి పనులకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్ల పనులకు భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ కృషితో ప్రతి నిరుపేదకు ప్రభుత్వ పథకాలు అందేలా ప్రభుత్వం ఏర్పడగానే ప్రజా పాలన కార్యక్రమం మొదలు పెట్టారని ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి మేలు చేకూరుతుందన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించడం వల్ల అంతర్గత రహదారులు బాగుపడుతున్నా యన్నారు. ఒకప్పుడు వర్షం పడితే రోడ్లు బురదగా మారి నడవడానికి ప్రజలు ఇబ్బందులు పడేవారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నదని వెల్లడించారు. ప్రతిఏటా ఉపాధి హామీ, గ్రామ పంచాయతీ నిధులతో సీసీ రోడ్లు నిర్మిస్తున్నామని సూచించారు. ఇందులో భాగంగానే ప్రజల ఇబ్బందులు తొలగిపోతున్నాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజు రెడ్డి, సాయిబాబా, తోకల రవి, తిరుపతి రెడ్డి, జూరాల రాములు,మహేందర్ నాయుడు, దేవేందర్, రాజు, రాములు, అంజి, సీపీఐ(ఎం) నాయకులు, చెన్నయ్య, వెంకటేష్, వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు ర్యాలీ



నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డికి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా కాంగ్రెస్ ప్రభుత్వం నియమించింది. పదవి బాధ్యతలు స్వీకరించిన ఆయన మొదటిసారిగా వనపర్తి నియోజకవర్గం వర్గానికి వచ్చిన సందర్భంగా నియోజకవర్గ ప్రజలు ఆయనను సాదరంగా ఘనంగా ఆహ్వానించారు. పలు ప్రాంతాలలో గజమాలతో ఆయనను గజ మాలలతో ఘనంగా ఆయనను సత్కరించారు. మొదట ఆయన బుద్ధారం గండి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గోపాల్‌పేట, తాడిపర్తి, తిరుమలాపూర్, నర్సింగయ్యపల్లి, వనపర్తికి ఆయన కాన్వాయ్‌తో వచ్చారు. నర్సింగాయపల్లి నుండి ఆయన ప్రచారంథంలో వనపర్తి మీదుగా ఆయన రోడ్ షో నిర్వహించారు.

ప్రచార రథం నుంచి ఆయన కిందకు దిగి ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడుకుంటూ అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ఆయన వెంట కిరణ్‌కుమార్, రాజేంద్ర ప్రసాద్ యాదవ్, డి.కృష్ణ, పరశురాం, తదితరులు ఉన్నారు.

డబల్ ఓటర్లను గుర్తించి తొలగిస్తాం



నవ తెలంగాణ : అచ్చంపేట

త్వరలో పార్లమెంటు ఎన్నికలు జరు గనున్న నేపథ్యంలో వివిధ మండలాల్లో ఓటర్ల జాబితాలో డబల్ ఓటర్లను గుర్తించి తొలగించే ప్రణాళికలు రూపొందిస్తున్నామని అచ్చంపేట ఆర్డీఓ మాధవి తెలిపారు. బుధవారం తన చాంబర్‌లో విలేకర్లతో ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని చారగొండ, వంగూరు, ఉప్పు నుంతల, అచ్చంపేట, బల్మూర్, లింగాల, అమ్రాబాద్, పదర మండలాల్లో 9వేలకు పైగా డబల్ ఓటర్లు ఉన్నట్లు పలు రాజకీయ పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. వచ్చిన ఫిర్యాదులు, కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని మండలాలలో ఓటర్ జాబితాపైన ప్రత్యేకంగా విచారణ చేసినట్లు తెలిపారు. మొత్తంగా 201 ఓట్లు డబల్ ఓట్లుగా ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. వీటిని ఓటరు జాబితా నుండి వెంటనే తొలగించడం జరుగుతుందన్నారు.

వాహనాల తనిఖీలు



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణ శివారులోని జూరాల క్రాస్ రోడ్ వద్ద ఆత్మకూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. అలాగే వాహనదారులకు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సరైన ధ్రువపత్రాలు వెంబడ వుంచుకోవాలని, మద్యం తాగి వాహనాలు నడపకూడదని, త్రిబుల్ రైడింగ్, మైనర్లు డ్రైవింగ్ చేయడం ఈ సందర్భంగా వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎస్సై నరేందర్ , కానిస్టేబుల్ బాలరాజు, యుగంధర్, నరసింహ , తదితరులు పాల్గొన్నారు.

ప్రజా దీవెనకు తరలిన కాంగ్రెస్ నాయకులు



ఆత్మకూరులో..

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం మహబూబ్‌నగర్‌లో నిర్వహిస్తున్న కాంగ్రెస్ ప్రజా దీవెన కార్యక్రమానికి ఆత్మ కూరు పట్టణ, మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు వివిధ వాహనాలలో తరలి వెళ్లారు. ఇటి కార్యక్రమానికి మండల అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, నియోజకవర్గ నాయకులు తులసిరాజ్ , జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, పట్టణ, గ్రామాల నాయకులు గంగాధర్, వెంకట నరసింహారావు, గాలిపంపు శ్రీను, రఘు గౌడు, టాకీ అంజనేయులు, మహిళలు తరలివెళ్లారు.

మదనాపురం : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎంపీఎస్ డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో బుధవారం నిర్వహించిన ప్రజా దీవెన బహిరంగ సభకు మండల నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్ళారు. ఆయా గ్రామాల నుండి నాయకులు, కార్యకర్తలు వెళ్లిన వాహనాలకు మండల కాంగ్రెస్ నాయకులు జెండా ఊపి వాహన ర్యాలిని ప్రారంభించారు. దుప్పల్లి గ్రామానికి చెందిన హమాలీ కార్మిక నాయకులు నగిరీ అంజనేయులు అధ్వర్యంలో కొందరు హమాలిలు భారీగా ఈ సభకు వెళ్ళడం పట్ల గ్రామ తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీపనగండ్ల : మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా దీవెన బహిరంగ సభకు వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నక్క విష్ణు, నాయకులు వైయస్.వెంకటయ్య, బసవరాజ్ గౌడ్, వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కృష్ణ, గోపి, మహేష్, బాలపీరు తరలి వెళ్లారు.

పెబ్బేరు : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుపుతున్న పాలమూరు ప్రజా దీవెన సభకు వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ శ్రే ణులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆధ్వర్యంలో బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లారు. ఇట్టి వాహన శ్రేణిని వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నేతలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాకయికులు పాల్గొన్నారు.



మదనాపురంలో..



పెబ్బేరులో..



వీపనగండ్లలో..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
గురువారం | మార్చి 07, 2024 | www.navatelangana.com

ఓటరు అవగాహనలో భాగంగా ముగ్గుల పోటీ

- కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నవతెలంగాణ-కందనూలు

త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచడమే ధ్యేయంగా అధికారులు పలు కార్యక్రమాలు నిర్వహించాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఓటర్ అవగాహన కార్యక్ర మం స్వీప్‌లో భాగంగా జిల్లాలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్‌లో ఉదయం 9:30గంటలకు ముగ్గుల పోటీ ఉంటుందని మహిళలు పాల్గొని ఎన్నికలకు సంబంధించిన అవగాహన కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఆయన కోరారు. ప్రజలందరూ ఓటు హక్కును వినియోగించుకోవా లని, ఓటు ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తుందని, ప్రజాస్వామ్యం తిరిగి ఓటరును కాపా డుతుందని, ఓటు అనే ఆయుధాన్ని ప్రజాస్వామ్య పరిరక్షణకు ఉపయోగించుకో వాలని ప్రజలను కోరారు. ఓటింగ్ శాతాన్ని పెంచడమే ధ్యేయంగా కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. దానిలో భాగంగా స్వీప్ ఆధ్వర్యంలో జిల్లాలో ముగ్గుల పోటీలు నియోజకవర్గస్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయిలో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేస్తామని ప్రతి ఒక్కరూ పాల్గొనాలని డీఆర్‌డీఓ పీడీ చిన్న ఓబులేసు ప్రజలను కోరారు.

బహుజనుల ప్రయోజనం కోసమే బీఆర్ఎస్‌తో పొత్తు

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్



అచ్చంపేట : బహుజనుల ప్రయోజనం కోసమే బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టు కున్నట్లు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో బీఎస్పీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థిని గెలి పించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశంలో రాష్ట్రంలో ప్రస్తుతం రాజ్యాంగం హక్కులు ప్రమా దంలో ఉన్నాయని వాటి సంరక్షణ కోసమే బీఆర్ఎస్‌తో కలిసి నిర్ణయించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను చర్చించకుం డా అసెంబ్లీ సమావేశాలను కాలయాపన చేశారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో బహుజన వాదం వినిపించడానికి బీఎస్పీ నిరంతరంగా కృషి చేస్తుంద న్నారు. కార్యక్రమంలో అచ్చంపేట ఇన్‌చార్జి సుగురిబాబు, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ ఎంపీటీసీలు కాంగ్రెస్‌లో చేరిక



బల్మూరు : మండల పరిధిలోని మూడు గ్రామాల బీఆర్ఎస్ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్‌కి రాజీనామా చేసి అచ్చంపేట ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు డా.వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు వారు ప్రక టించారు. మండలంలోని అనంతవరం, బాణాల, రామాజీపల్లి గ్రామాలకు చెం దిన ఎంపీటీసీ సభ్యులు తిరుపతమ్మ, శాంత, అనిత, బీఆర్ఎస్ మండల సీనియ ర్ నాయకులు హరిలాల్, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీలో చేరా రు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, ఎంపీపీ వేనేపల్లి అరుణ, నాయకులు నర్సింగరావు, రమేష్, మైలారం శ్రీను, మైసన్న, పాల్గొన్నారు.

ప్రమాద భీమా చెక్కు అందజేత



కోడేరు : మండలంలోని తీగలపల్లి గ్రామానికి చెందిన గొల్ల జనమోని ఈశ్వరమ్మ భర్త మంతయ్య గత సంవత్సరం అక్టోబర్ 15న జనుంపల్లి గ్రామ మంత్రాలమ్మ గుడి దగ్గర బైక్ ప్రమాదంలో చనిపోయారు. ఈశ్వరమ్మకు బీఆర్ ఎస్ సభ్యత్వం ఉన్నందున ప్రమాద భీమా కింద రూ.2లక్షల చెక్కును బుధవా రం కొల్లాపూర్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఈశ్వరమ్మ కుమా రునికి జనమోని రేణయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తీగలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కే.శివారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కే.భాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్త ఆంజనేయులు గౌడ్, తాలూకా నాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



బిజినేపల్లి : మండల కేంద్రంలోని చిన్నపీరు గ్రామ పంచాయతీలోని రామ్ సింగ్ తాండకు డాక్టర్ రాజేష్‌రెడ్డి ఆదేశా ల మేరకు ఎన్ఆర్ ఈజీఎస్ నిధుల నుండి రూ.5లక్షలు మంజూరయ్యాయి. వారి ఆదేశాల మేరకు బుధవారం సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి గోవిందు నాయక్, తండా నాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల పనులు ప్రారంభం



కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండలం, ముక్కిడిగుండంలో నూతనం గా సీసీ రోడ్లను ముక్కిడిగుండం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో రూ.15లక్షలతో సీసీ రోడ్లను నిర్మిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శారదా లోకేష్, ఎంపీటీసీ బోజ్య మాజీ ఎంపీటీసీ లోక్య పాత్లవత్ గోవింద్, ఓరె మల్లయ్య, ఓరె వెంకటస్వామి, చింతలపల్లి ప్రకాష్ యాదవ్, తారసింగ్, రాజు, గోపాల్, సుఖ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఉపాధ్యాయునికి సభ్యత్వం ఉండాలి

వంగూరు : ఉపాధ్యాయలకు ప్రతి ఒక్కరికి సభ్యత్వం ఉండాలని రాజేందర్ శశాంక్ రెడ్డి అన్నారు. బుధవారం మండల శాఖ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా వంగూర్, తుమ్మలపల్లి, వెంకటపూ ర్, మచినేనిపల్లి, ఉప్పల పహాడ్, ఉమ్మాపూర్, గాజర, తిప్పరెడ్డిపల్లి, తిరుమల గిరి పాఠశాలల ఎస్‌జీటీ ఉపాధ్యాయులు సభ్యత్వాలు చేయించారు. సభ్యత్వాలు ఉండటం వల్ల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడానికి పాఠశాలల బలోపే తానికి కూడా ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చెన్నకేశవులు, ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, మల్లేష్, తిరుమలేష్, ప్రశాంత్, సాయి రమేష్, భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులో వ్యక్తి మృతి

నవతెలంగాణ-బిజినేపల్లి



అనారోగ్యంగా ఉన్న కొడుకు రామకృష్ణ (40)ను తల్లి అనసూయమ్మ ఆర్టీసీ బస్సులో తీసుకోస్తుండగా మృతి చెందాడు. మృతుడి తల్లి అనసూ యమ్మ బుధవారం తెలిపిన వివ రాల మేరకు మృతుడు మహబూబ్‌నగర్ పట్ట ణంలో వైన్స్ షాపులో పనిచేస్తూ బిజినేపల్లి నుంచి వెళ్ళి వచ్చేవాడు. నాలుగైదు రోజులుగా ఇంటి రాలేదు. దీంతో బుధవారం తల్లి మహ బూబ్‌నగర్ పట్టణంలో అనారోగ్యంతో నీరసం గా ఉన్న కొడుకును ఆర్టీసీ బస్సులో బిజినేపల్లికి వెంటబె ట్టుకొచ్చింది. బస్టాండ్ రాగానే పడుకొని ఉన్న కొడుకును తల్లి ఎంత లేపిన లేవకపోవడంతో ఆర్టీసీ బస్సులోనే ప్రాథమిక వైద్య కేంద్రానికి తీసుకె ళ్ళారు. అక్కడ వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడిది వన పర్తి కాగా జీవనోపాధి కోసం ఐదు నెలలుగా బిజినేపల్లిలో అద్దెకు ఉంటున్నారు.

తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి

- జిల్లా అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్

నవతెలంగాణ-బిజినేపల్లి



గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఎద్దడి రాకుండా ప్రణా ళిక రూపొందించి చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదే శించారు. మండలంలోని మంగనూర్‌లో బుధవారం ఆకస్మికంగా పర్యటించి భగీరథ వాటర్ ట్యాంకు, మోటర్లను పరిశీలించి సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడారు. అలాగే పారిశుధ్య సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ కాలనీలను శుభ్రంగా ఉంచాలన్నారు. నర్సరీల్లో పెంచు తున్న ప్రతి మొక్కను బతికించి రాబో య్యే వానాకాలం వరకు లక్ష్యం మేరకు మొక్కలను సిద్ధం చేయాలన్నారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని వడ్డించాలని ఆదేశించారు. అలాగే విద్యార్థులను చదవడం, రాయడంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డికి సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ కతాలప్ప, పంచాయతీ కార్యదర్శి విమల, ఫీల్డ్ అసిస్టెంట్ కురుమూర్తి ఉన్నారు.

అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేస్తాం : ఎమ్మెల్యే

- త్వరలోనే మన ఇసుక మన ఊరు ద్వారా ఇసుక సరఫరా చేస్తాం

నవతెలంగాణ-అచ్చంపేట

దుందుభి నది నుంచి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. బుధవారం పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రజలు ఇంటి నిర్మాణం కోసం. అదే విధంగా అభివృద్ధి పనుల కోసం ఇసుక సరఫరా కోసం ప్రత్యేకంగా ఆన్‌లైన్ ద్వారా బుకింగ్‌లు చేస్తున్నామని తెలిపారు. ఇసుక అవసరం ఉన్న ప్రజలు నేరుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభు త్వం తీసుకున్న నిర్ణయానికి ప్రజల సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా



దుందుభి నదిలో రెండు ఇసుక రీచరులను గుర్తించి, ఏజెన్సీ ద్వారా మాత్రమే తక్కువ ధరకు ప్రజల శ్రేయస్ కోసం సరఫరా చేస్తున్నామన్నారు. ఒక ట్రాక్టర్ ఇసుక దుర్విని అందు నుంచి అచ్చంపేటకు రూ.2,500 నుంచి 3వేలకు మాత్ర మే సరఫరా చేస్తామన్నారు. దూర ప్రాంతాలకు రూ.3,500 నుంచి 4వేలకు సరఫరా చేస్తామన్నారు. అక్రమ ఇసుక రవాణాకు సొంత పార్టీ కార్యకర్తలు ప్రయత్నించిన సహించేది లేదని హెచ్చరించారు. పేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేద ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారంగా ఆరు గ్యారెంటీలను విజయవంతంగా అమలు చేయడానికి ప్రణాళిక పద్ధతి రూపంలో అమలు చేస్తామని తెలిపారు. విలేకరుల సమావేశంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ హరిచంద్ర, సీనియర్ నాయకులు డాక్టర్ మోపతయ్య తదితరులు ఉన్నారు.

నాగనూల్ కేజీబీవీ ఎస్‌ఓను సస్పెండ్ చేయాలి

- ఎస్ఎఫ్ఐ, ఐద్వా జిల్లా కార్యదర్శులు
- కేజీబీవీ పాఠశాల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-కందనూలు

నాగనూల్ కేజీబీవీ ఎస్‌ఓను తక్షణమే సస్పెండ్ చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి గీత, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.తారాసింగ్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని నాగనూల్ కస్తూర్బా గాంధీ పాఠశాలకు ఎస్ఎఫ్ఐ,





ఐద్వా ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థు లకు నాసిరకమైన భోజనం అందిస్తున్నారన్నారు. మెనూ ప్రకారం పాటించట్లేదని అన్నంలో రాళ్లు, పురుగులు వస్తున్నాయన్నారు. నీళ్ల సాంబరు, పప్పుచారు విద్యా ర్థులకు నాసిరకమైన కూరగాయలు వండిస్తున్నారన్నారు. అదేవిధంగా పాఠశాల లో నాసిరకమైన భోజనం విద్యార్థులు తినడం వల్ల అనారోగ్యాలకు గురవుతున్నా రని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో దాదాపు 20 మంది విద్యార్థులు అనారోగ్యానికి గురై ఇంటికెళ్లారన్నారు. తరగతి గదిలోని విద్యార్థులు చదువుకొని అక్కడే తిని పండుకుంటున్నారని విద్యార్థులకు ఇబ్బందిగా ఉందని వారున్నారు



ఫ్యాన్లు లేక దోమలకాటులకు విద్యార్థులు గురవుతున్నారన్నారు. మరుగుదొడ్డి లీకేజీ కంపు వాసనతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు విద్యార్థుల తో ఆదివారం ఉదయం 4:30గంటల నుంచి వంటలు చపాతీలు చేస్తున్నారని వారన్నారు. త్రాగడానికి మంచినీరు లేక ఉప్పునీరును విద్యార్థులు తాగుతున్నారని వారన్నారు. నాసిరకమైన కూరగాయలు, ఉడికి ఉడకని అన్నం, నూనె లేకుండా కూరను విద్యార్థులకు వండుతున్నారని, వారానికి ఒక గుడ్డు ఒక అరటిపండు మాత్రమే పెడుతున్నారన్నారు. గత ఆరు నెలల నుంచి పాలు, పెరుగు విద్యార్థుల కు అందిస్తలేరని వారన్నారు. ఈ సమస్యలు పరిష్కరించి ఎస్‌ఓపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు లక్ష్మణ్, ఐద్వా నాయకులు ఈశ్వరి, నవనీత పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం విచ్ఛిన్నం కాక తప్పదు : మాజీ ఎమ్మెల్యే గువ్వల

- ఎల్ఆర్ఎస్ ఫీజులను రద్దు చేయాలని డిమాండ్

నవతెలంగాణ- అచ్చంపేట

ఎమ్మెల్యేలు, మంత్రుల మధ్య సంకేతం లోపం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం విచ్ఛిన్నం కాక తప్పదని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. బుధవారం పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లా డారు. ప్రభుత్వం నిర్ణయించిన ఎల్ఆర్ఎస్ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రయోజనాలను మర్చిపోయి ఎల్ఆర్ఎస్ ద్వారా రూ.20వేల కోట్ల దోపిడీ చేయడానికి ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తుందన్నారు. ఎన్నికల కోసం సాధ్యం కానీ హామీలను ప్రకటించి, వాటిని అమలు చేయకుండా ఓట్లు దండుకొని పేద ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. ప్రజాస్వామ్య బద్దంగా ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగానే అచ్చంపేటలో నిరసన చేయాలని భావించినప్పటికీ రెవెన్యూ అధికారులు, పోలీసులు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా చూపుతూ నిరసన చేయడానికి అవకాశం ఇవ్వడం లేదన్నారు. రూ.4వేల ప్రతినెల పింఛన్ ఇస్తామని, రైతు భరోసా పథకం ద్వారా ప్రతి ఎకరానికి రూ.15వేలు పెట్టుబడి సహాయం ఇస్తామని మాయమాటలు



చెబుతూ రైతులను, ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ప్రజల సమస్యలను అభివృద్ధి పనులను మరిచిపోయి ఎమ్మెల్సీ, పార్లమెంటు ఎన్నికల పైన ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు. ప్రజల ప్రయోజనాల కోసం ఉద్యమాలను ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, నరసయ్య యాదవ్, రమేష్ రావు, రమేష్, తదితరులు ఉన్నారు.

హైవే ఇరువైపులా అగ్ని ప్రమాదం

- 15 ఎకరాలలో వ్యాపించిన మంటలు
- కాలిన పైపులు, హరితహారం మొక్కలు

నవతెలంగాణ - ఉప్పునుంతల



మండలం పిరాట్వానిపల్లి గ్రామ పరిధిలో బస్‌స్టాప్ (శ్రీశైలం-హైదరాబాద్ హైవే రహదారి ఇరువైపులా బుధవారం అగ్ని మం టలు సంభవించాయి. గమనించిన సూర్య తండ పంచాయతీ సెక్రెటరీ సుశాంత్ రెడ్డి 101కి డయల్ చేసి ఫైర్ టేషన్‌కు సమాచారం అందించడంతో వెంటనే స్పందించిన ఫైర్ సిబ్బంది 15నిమిషాల వ్యవధిలో సంఘటన స్థలానికి చేరుకొని





రెండు గంటలుగా అహర్నిశలుగా శ్రమించి ఫైర్ ఇంజన్ తో, తంగేడు ఆకులతో చేతితో కొట్టి మంటలు అదుపులోకి తెచ్చారు. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో చోటు చేసుకోగా అటు ఎండలో ఇటు మంటలు వేడికి ఫైర్ సిబ్బందికి ఇబ్బందులు పడ్డారు. వ్యవసాయ బావికి సంబం ధించిన రైతు మాట్లాడుతూ తన తన వ్యవసాయనికి వాడే అఖండం పైపు 150 మీటర్ల వరకు కాలిపోయాయని వాటి విలువ సుమారు రూ.20వేలు ఉంటుందని తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా నాటిన హరితహారంలో పెంచిన 150 మొక్కలు నీరు పెట్టి పెంచిన చెట్లు అగ్నికి గురై కాలిపోయినట్లు ఫీల్డ్ అసిస్టెంట్ లక్కీరాం తెలిపారు. ఈ ప్రమాదానికి కారణం గుర్తుతెలియని వ్యక్తులు ఉండవచ్చు అనే అనుమానాలు వ్యక్తం చేశారు. ఫైర్ సిబ్బంది లీడింగ్ ఫైర్ మాన్ రంగస్వామి, డీఓపీ బాలరాజు, ఫైర్ మాన్ ఖాదర్ పాషా, హెచ్‌జీ.శ్రీనివాస్, సిబ్బందితో పాటు రైతు దొడ్ల తిరుపతయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ లక్కీరాం, లక్ష్మణ్ ఉన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ డెస్క్

పదరా మండల కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ పాఠశాలలో సీడీపీఓ దమయంతి మహిళల ను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళల హక్కులపై మహిళలకు అవగాహన కల్పిం చారు. బాల్య వివాహాలను అరికట్టడం, బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలిం చడం వంటి అంశాలపై మహిళలకు అవగాహన కల్పించారు. మహిళలు అన్ని రంగాల లో ముందున్నారని వారిని అన్ని రంగాలలో ప్రకటించాలని మహిళలను చిన్నచూ పు చూడొద్దని వారు తెలిపారు. దేశంలో మహిళలు క్రీడలలో, చదువుల్లో ఎంతో గాను ముందుకు వస్తున్నారని దేశ కీర్తిని నలువైపులా చాటుతున్నారని వారికి మరింత ప్రోత్సాహాన్ని అందించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఉమెన్ హబ్ వెంకటమ్మ, సూపర్వైజర్ సునీత, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

కందనూలు : జిల్లా కేంద్రంలోనీ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పరిధిలో ఉన్నటువంటి జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాస రచన, రంగోళి పోటీలను నిర్వహించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన



విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో డీహెచ్ఈడబ్ల్యూ జిల్లా కో-ఆర్డినేటర్ శ్వేత, ప్రిన్సిపల్ కమర్ షాజహాన్ సుల్తానా, ఉమెన్ ఎంపవ ర్మెంట్ అధికారినిలు ఉమాదేవి, వనిత, ఐసీడీఎస్ ఎస్‌డబ్ల్యూ వేణుగోపాల్, ఐసీడీఎస్ సూపర్వైజర్ కృష్ణవేణి, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహిళా విభాగంతో ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జయచంద్ర ఫోటోగ్రఫీ అధినేత స్టిల్ కెమెరా మెన్ శ్రీధర్ భూశెట్టి మహిళలకు ఉచితంగా ఫోటో గ్రాఫీ వర్క్ షాప్ దొడ్డి కొమరయ్య హాల్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం చిక్కడపల్లి, హైదరాబాద్ లో ఫోటో గ్రాఫీ సంబంధించిన కెమెరాలోని మెలకువలు నూతన టెక్నాలజీ, బిజినెస్ స్కిల్స్ తెలిపారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు వెంకటరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె.హుస్సేన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి శైలేందర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి వై.లక్ష్మారెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎల్.జయ మాధురి, కార్యదర్శి తులసి, కోశాధికారి విజయ లక్ష్మి, గౌరవ అధ్యక్షురాలు శారద, మహిళా కమిటీ తెలంగాణ మహిళా ఉపాధ్యక్షురాలు కాసాని నిర్మలాదేవి, శివరూప, గీత, లక్ష్మీ జ్యోతి, నవనీత, మహిళ ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలో చంద్రబండ తాండ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు డి.మల్ల య్య ఒక ప్రకటనలో తెలిపారు. డీఈఓగా ఏ.రోజా, ఎంఈఓగా ఎల్.సంజన, హెచ్‌ఎంగా ఎం.గౌతమ్, ఉపాధ్యాయులుగా వరుణ్, సునీల్, వెంకటేష్, ఐషు, సరిత, జస్వంత్, ఉపేంద్ర, దినాకర్, రాజేందర్ తమ విధులను చక్కగా నిర్వహిం చారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.మల్లయ్య మాట్లాడుతూ సమాజం పట్ల ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలంటే నేటి సమాజంలో విద్య ఆవశ్యకత ముఖ్యమన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి విద్యార్థి దశను పునాదిగా చేసుకొని సమాజంలో ప్రత్యేక



పాత్ర పోషించాలన్నారు. ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వీపర్, విద్యార్థుల తల్లిదండ్రులు, అంగన్వాడీ టీచర్ పాల్గొన్నారు.

ముచ్చర్లపల్లిలో.. పట్టపగలే దొంగలు హల్‌చల్

- బంగారు వెండి అభరణాల చోరీ

నవతెలంగాణ-ఊరుకొండ

మండల పరిధిలోని ముచ్చర్లపల్లిలో పట్టపగలే దొంగలు హల్‌చల్ చేసిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఏఎస్ఐ, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ముచ్చర్లపల్లి గ్రామానికి చెందిన దార కేశన్న ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తుతెలియని దుండగులు ప్రవేశించి బంగారు అభరణాలు చెవుల కమ్మలు, మ్యాట్నీలు, సుమారు 60 తులాల వెండి మొత్తం రూ.80వేల విలువ చేసే అభరణాలు దొంగిలించినట్లు బాధితులు కేశవులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు ఏఎస్ఐ ఇస్మాయిల్ తెలిపారు.

ఒకేసారి రెండు ఉద్యోగాలు సాధించిన గృహిణి

కందనూలు : ఒకేసారి రెండు ఉద్యో గాలు సాధించి తోటి ఉద్యోగార్థులకు ఆద ర్శంగా నిలిచింది. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి రఫియా బేగంకు ఇటీవల విడుదలైన గురుకుల ఉపాధ్యాయ ఉద్యోగ ఫలితాల్లో పీజీటీ విభాగంలో రాష్ట్ర స్థాయిలో 39వ ర్యాంకు సాధించడంతో పాటు టీజీటీ ఫలితాల్లో కూడా ప్రతిభ కనబరిచి ఉద్యోగం సాధించారు. భర్త షఫీక్ అహ్మద్ సహకారంతో తాను తన లక్ష్యాన్ని సాధించానని ఆమె తెలిపారు.

పీఎంజేజేబీవై పథకాన్ని వినియోగించుకోవాలి

బిజినేపల్లి : ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకాని ప్రజలు వినియోగించుకోవాలని బుధవారం యూబీఐ బ్యాంక్ మేనేజర్ సందీప్ కిరణ్ అన్నారు. మండలంలోని పాలెంలోని యూబీఐ బ్యాంక్‌లో లింగసానిపల్లి గ్రామా నికి చెందిన చికొంద్ర సుల్తానమ్మ పీఎంజేజేబీవై పథకంలో ప్రీమియం చెల్లిం చింది. ఈమధ్య అనారోగ్యంతో మృతి చెందడంతో పీఎంజేజేబీవై పథకం భీమా చెక్కు రూ.2లక్షలు రావడంతో మృతురాలి భర్త చికొంద్ర శివయ్యకు అందజేశా రు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తక్కువ ప్రీమియంతో ఎక్కువ భీమా పొందే పీఎంజేజేబీపై పథకాన్ని నిరుపేద ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. చెక్కు అందజేసిన వారిలో బ్యాంక్ సిబ్బంది వెంకటేష్ నాయక్, స్రవంతి, శిరీష, జాహ్నవి, రాజులు ఉన్నారు.

కన్న కొడుకును కత్తితో పొడిచి చంపిన తండ్రి



బిజినేపల్లి : కన్నతండ్రి తాగిన మైకంలో తన కన్న కొడుకు జెట్టి శివ (18)ను కత్తితో కడుపులో పొడిచి కడతేర్చిన ఘటన కలకలం సృష్టిం చింది. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినే పల్లి మండలం నందివడ్డెమాన్‌లో బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు మృతుడు శివ కన్నతండ్రి జెట్టి నాగయ్య తాగిన మైకంలో తల్లి తిరుపతమ్మతో గోడువపెట్టు కొని కొడుతుండగా వద్దని వారించేందుకు వెళ్లిన కొడుకును కత్తితో పొడిచాడు. పేగులు బయటకు వచ్చి రక్తపు మడుగులో పడి ఉన్న శివను స్థానికులు వెంటనే నాగర్‌కర్నూల్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. నిందితుడు నాగయ్యను పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తాం : డీఎస్పీ

తిమ్మాజిపేట : గ్రామంలో జరిగిన దొంగతనాలకు సంబంధించి దొంగల ను గుర్తించేందుకు వీలుగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మండలంలో గొరిటలో ఇటీవల వరుస దొంగతనాలలో జరిగిన రెండు ఇండ్లను పరిశీలించారు. రెండు ఇండ్లలోను 21 తులాల బంగారం 10లక్షల నగదు, 60 తులాల వెండి చోరీ జరిగినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలు సుకున్నారు. పెద్ద మొత్తంలో నగదు, బంగారు ఆభరణాలు ఇంట్లో దాచుకోవ డంపై ఆరా తీశారు. చుట్టుప్రక్కల పరిసరాలను పరిశీలించి గ్రామస్థులతో మాట్లాడారు. ఇరుగుపొరుగు వారి ఇండ్లలో ఉన్న సీసీ కెమెరాల ద్వారా ఆధారా ల కోసం పరిశీలిస్తున్నామన్నారు. గ్రామంలో 8మంది సభ్యులతో కూడిన పోలీస్ బృందాన్ని ఏర్పాటు చేస్తున్నామని, వారు గ్రామంలోకి వచ్చి పోయే వారి కదలిక లను గమనిస్తూ తమకు సమాచారం ఇస్తున్నారన్నారు. ఈ మేరకు అన్ని చర్యలు చేపడుతూ బాధిత కుటుంబాలకు త్వరగా న్యాయం జరిగే లా చూస్తామన్నారు. సీఐ కనకయ్య గౌడ్, పోలీస్ కానిస్టేబుల్ బాలస్వామిలు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట-గద్వాల
గురువారం | మార్చి 7, 2024 | www.navatelangana.com

జీ.పీ కార్మికుల వేతనాలు చెల్లించాలి : సీఐటీయూ



నారాయణపేటటౌన్ : గ్రామపంచాయతీ వర్కర్ల వేతనాలు చెల్లించాలని సీఐటీయూ మండల కార్యదర్శి జోషి కోరారు. బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో దామరగిద్ద మండల ఎంపీడీవోకు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి జోషి మాట్లాడుతూ దామరగిద్ద మండలంలో గ్రామపంచాయతీ వర్కర్ల జీతాలు గత మూడు నెలల నుంచి పెండింగ్లో ఉన్నాయని, గ్రామపంచాయతీ వర్కర్లు జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అప్పులు చేసి కుటుంబాన్ని పోషించుకుంటున్నారన్నారు. వెంటనే జీతాలు చెల్లించాలని, లేని పక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు, సీఐటీయూ నాయకులు, ఎల్లప్ప, వెంకటప్ప, మహదేవ్, రవి, థామస్, వెంకటప్ప, బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ ఎమ్మెల్యేను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రానికి చెందిన పీఏసీఎస్ చైర్మన్ పుట్టి ఈదప్ప ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మార్చి 9వ తేదీన జిల్లా మత్స్య సహకార సంఘం ఎన్నికలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్చి 9 ఎలక్షన్ తర్వాత అందరికీ అనుకూలంగా ఉండే వ్యక్తులను ఎన్నుకుందాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దామరగిద్ద పీఏసీఎస్ చైర్మన్ పుట్టి ఈదప్ప, దామరగిద్ద మాజీ సర్పంచ్ శరన్ నాయక్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజు, గౌని శ్రీనివాస్, కోళ్ల వెంకటేష్, ఆళ్లగడ్డ కాంతు తదితరులు పాల్గొన్నారు.

విషయ పరిజ్ఞానంతో ముందుకు సాగాలి

- కలెక్టర్ కోయ శ్రీహర్ష

నారాయణపేటటౌన్ : విద్యార్థులు విషయ పరిజ్ఞానంతో ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని నారాయణపేట కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల సెమినార్ గదిలో బుధవారం భారత ప్రభుత్వం యువజన సర్వీసులు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మాక్ పార్లమెంట్ నిర్వహించారు. ఈ మాక్ పార్లమెంట్ లో కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొని పార్లమెంట్ హక్కులు విధులు, బాధ్యతలపై వివరించారు. మాక్ పార్లమెంట్ సందర్భంగా కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్రపతిగా, ప్రధానిగా, కేంద్ర మంత్రులుగా, పార్లమెంట్ ప్రతిపక్ష నేతలుగా వ్యవహరించారు. ప్రభుత్వ ప్రతిపక్ష హోదాలలో పలు అంశాలు సమస్యలను చర్చించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాక్ పార్లమెంట్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లెజిస్లేటివ్, ఎగ్జిక్యూటివ్, జ్యుడీషియల్ వ్యవస్థల గురించి తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రజల ఓట్ల ద్వారా ఎన్నుకో బడతారని, వాళ్ళు అసెంబ్లీ, పార్లమెంట్ లో చర్చించి తీసుకున్న నిర్ణయాలను పీఎం, సీఎం, సంబంధిత అధికారులు అమలు చేస్తారని తెలిపారు. ఆయా నిర్ణయాలు, నిబంధనల ప్రకారం కొనసాగుతున్నాయా? లేదా ? అని జ్యుడీషియల్ వ్యవస్థ పరిశీలిస్తుం దని వివరించారు. విద్యార్థులు ఏదైనా అంశంపై డిబేట్ చేయాలనుకుంటే ముందుగా ఆ అంశంపై సంపూర్ణ అవగా హన కలిగి ఉండాలని, అప్పుడే ఆ డిబేట్ చక్కగా కొనసాగే అవకాశం ఉంటుందని చెప్పారు. అనంతరం మాక్ పార్లమెంట్ లో పాల్గొని చక్కటి ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులను అభినందిస్తూ కలెక్టర్ వారికి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రంగారెడ్డి, డీ వై ఎస్ ఓ వెంకటేష్, నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువజన అధికారి కోటా నాయక్, కళాశాల ఉపన్యాసకులు నారాయణ గౌడ్, డాక్టర్ షఫిక్ అహ్మద్, డాక్టర్ సీహెచ్ శంకర్, శ్రీనివాసులు, కృష్ణయ్య, కేశవులు ఎస్ వై కే అధికారులు రాజేందర్, అనిల్ గౌడ్, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



బీజేపీని ఓడించి ..
ఇండియా కూటమిని గెలిపించండి



- సీపీఐ(ఎం) రాష్ట్రకమిటీ సభ్యులు ఎంవీ రమణ

జోగులాంబ గద్వాల : బీజేపీని ఓడించి.. ఇండియా కూటమి, లౌకిక శక్తులకు పట్టం కట్టి మతతత్వ శక్తులకు అడ్డుకట్ట వేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవీ రమణ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో రేపల్లె దేవదాసు అధ్యక్షతన జరిగిన జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథుగా హాజరై మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారం లోకి వచ్చిన తర్వాత అన్ని రకాల వస్తువుల ధరలు 37శాతం పెరిగాయని, వీటికి అదనంగా జీఎస్టీ పేరుతో ప్రజలను దోచుకుంటున్నదని అన్నారు. గడచిన పది సంవత్సరాల బీజేపీ పాలనలో యువకులు, రైతాంగం పరిస్థితి దయనియంగా తయారయ్యిందని,మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే దేశం అధోగతి పాలవుతుందన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించకుండా దేశభక్తి పేరుతో మతోన్మాద రాజకీయాలకు పాల్పడుతున్న బీజేపీని ఓడించి ఇండియా కూటమి సభ్యులను గెలిపించాల్సిన అవసరం ఉందని అన్నారు. గడచిన కొన్ని రోజులుగా గిట్టుబాటు ధరకోసం పోరాడుతున్న రైతన్నల పోరాటాన్ని నిర్దాక్షిణ్యంగా అణిచి వేస్తున్న బీజేపీని ఓడించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశంలో ఆర్థిక సంక్షోభం నెలకొన్నదని, దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పక్కన పెట్టి మతాన్ని అడ్డు పెట్టుకొని ప్రజల బావోద్వేగాలతో రాజకీయాలు చేస్తున్నాదని విమర్శించారు. భారత్ రైస్ పేరుతో బియ్యం ధరలను తగ్గిస్తామని చెప్పిన కేంద్రం, రాష్ట్ర పౌరసరఫరా శాఖతో సంబంధం లేకుండా చేసి వాళ్ళు ఎక్కడ క్రయ, విక్ర యలు జరుగుతున్నాయో కూడా తెలియని పరిస్థితి నెలకొందన్నారు .కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు కై నిరంతరం ప్రభుత్వంపై ఒత్తిడీ తెచ్చి ప్రజలకు అందేలా చేస్తామని అన్నారు. రేషన్ కార్డు ఉన్నా లేకున్నా ప్రతి ఒక్కరూ ఆరు గ్యారెంటీలకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీని ఓడించి, ఇండియా కూటమిని గెలిపించి వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులకు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి, సభ్యులు మద్దిలేటి రమేష్ , వీవీ నర్సింహా , పరం జ్యోతి , ఉప్పేర్ నర్సింహా, నర్మదా , ఈదన్న , మండలాల కార్యదర్శులు ఆంజనేయులు , ఈశ్వర్ , గంగన్న సవారీ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికలు సిద్ధం చేయండి : ఎంఈఓ



ఊట్కూర్ : 30 రోజుల కార్యశరణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మండల విద్యాధికారి వెంకటయ్య అన్నారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఉపాధ్యాయులు తమ తరగతి గదిలో విద్యార్థులను వారి స్థాయిలకు అనుగుణంగా ఏ బీ సీ గ్రేడ్ లుగా విభజించాలని వెనుకబడిన బీ. సీ. గ్రేడ్ విద్యార్థులను ఏ గ్రేడ్ లోకి తీసుకుని రావడానికి ఈ 30రోజులు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకొని అమలు పర్చాలని సూచించారు. పదవ తరగతి పరీక్షలో ఇన్విజిలేటర్‌గా విధులు నిర్వర్తించే వారు కూడా అందుకు అనుగుణంగా ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. మిగిలిన పాఠాలను పూర్తి చేయుటకు కూడా తగిన ప్రణాళిక ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎఫ్ఐఎన్ నోడల్ అధికారి సురేష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సత్య నారాయణ, సెక్రెటరీ లు, జగదీష్, ఎం. లక్ష్మారెడ్డి సీఆర్పీలు భీమన్న, మహేష్, రాజశేఖర్, కృష్ణ, గోపాల్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

మరికల్ : మండలంలోని పెద్ద చింతకుంట గ్రామంలో సీసీరోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, గొల్ల కృష్ణయ్య ,బెలగొంది వీరన్న, ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీరోడ్డు పనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10 లక్షలను ఎన్, ఆర్ ఈజీఎస్ పథకం కింద మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద చింతకుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయ కులు సూర్య మోహన్ రెడ్డి, చాకలి రాజు, కావలి మాసన్న ,సోమిరెడ్డి , రాఘవేంద్ర, రాము ,రామకృష్ణ, చంద్రశేఖర్, భగవంతు రెడ్డి ,హనుమంత్ రెడ్డి ,వెంకటన్న గ్రామ పెద్దలు, యువకులతోపాటు ఏఈ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు లెమన్ జ్యూస్ పంపిణీ



మరికల్ : మరికల్ మండల కేంద్రంలో వేసవిని దృష్టిలో పెట్టుకుని పేట ఎన్ఎస్‌యూఐ కమిటీ సభ్యులు మొహమ్మద్ అన్వర్ ఆధ్వర్యంలో లెమన్ జ్యూస్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరికల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వద్ద ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా లెమన్ జ్యూస్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు.

ఘనంగా రేణుక ఎల్లమ్మ రథోత్సవం



గట్టు : మండలంలోని చాగదోన గ్రామంలోని రేణుక ఎల్లమ్మ రథోత్సవాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ రథోత్సవంలో వివిధ గ్రామాల నుంచి వివిధ రాష్ట్రాల భక్తులు పాల్గొన్నారు. అంతకుముందు ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్నం అన్నదానం చేశారు . ఈ కార్యక్రమంలోని ఎంపీపీ విజయకుమార్ , మాజీ సర్పంచులు , ఎంపీటీసీలు , గ్రామస్తులు , కుడి ఆలయ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకోవాలి

- జిల్లా అధ్యక్షుడు మాచర్ల ప్రకాష్



గట్టు : అంబేద్కర్ జయంతి పండుగను ఘనంగా జరుపుకోవాలని జిల్లా అధ్యక్షుడు మాచర్ల ప్రకాష్ అన్నారు. బుధవారం మండలంలోని బోయాలగుడేంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల కన్వీనర్ బల్గెర మోజేష్ అధ్వర్యంలో అంబేద్కర్ జ్ఞాన సభ, గ్రామ కమిటీ ఎన్నిక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంబేద్కర్ లేకుంటే మన జీవితం ఉండేది కాదని ,ఆయన చూపిన దారిలో మనం పోవడం లేదు కాబట్టే ఆర్థికంగా, రాజకీయంగా ,సామాజికంగా వెనకబడి పోతున్నామని, ఘోరాలు ఇంక జరుగుతున్నాయని అన్నారు. అంబేద్కర్ జయంతి పండుగను ఘనంగా జరిపేందుకు జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రతి ఒక్కరూ సంసిద్ధులు కావాలని అన్నారు . దళితవాడను ప్రత్యేక గ్రామపంచాయతీలు చేస్తే 10 ఏళ్లలో దళితుల అభివృద్ధి చెందుతారన్నారు. మనం ఇంకా నిద్ర మత్తులో ఉన్నామని మన విద్యా ఉద్యోగ రాజకీయ ప్రయోజనాలు కూడా పోయే ప్రమాదం ఉందని మన హక్కుల కోసం నిరంతరం ఐక్యమ త్యంతో ఉండి కాపాడుకోవాలన్నారు. హక్కుల కోసం పోరాడాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగంను ఇంట్లో పెట్టుకోవాలని చదవాలని అన్నారు. మన బిడ్డలను ఉన్నత చదువులు చదివించాలని విజ్ఞప్తి చేశారు. చదువు మధ్యలో ఆపవద్దని వేడుకున్నారు. మన అభివృద్ధి కోసం మనమే నాయకత్వాన్ని వహించాలన్నారు. అనంతరం ఆల్ ఇండియా అంబేడుక యువజన సంఘం 'బోయలగూడెం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షు లుగా బాబు, ఉపాధ్యక్షులుగా తిమ్మలు , ప్రధాన కార్యదర్శిగా సుందరాజు , కోశాదికారిగా నంద కుమార్ , కార్యదర్శులుగా యోనా , యేసెప్, ఎలిషా,యువరాజు, ప్రభాకర్, ఆనంధ్, శాంతి కుమార్, ఏసు, రాజు, కార్యవర్గ సభ్యులుగా నర్సింములు, రాముడు, హనుమంతు, భమన్న', ఆమోతి ప్రకాష్ ముఖన్న , సువన్ రాజ్,సురేష్, సురేష్, డేవిడ్, సోషల్ మీడియా ఇన్‌చార్జీ జయపుభ తదితరులు పాల్గొన్నారు.

డయాగ్నొస్టిక్ సెంటర్ ప్రారంభం



ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని ధరూరు మండలం చెందిన జయప్రకాష్ కుమారుడు సుంకులమ్మ మెట్టు సమీపంలో నూతన డయాగ్నొస్టిక్ సెంటర్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.ఎమ్మెల్యేకి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ , జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ వీరన్న గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రిజ్వాన్, భగీరథ వంశీ కురుమన్న, మధు, వినోద్, పవన్ యాదవ్, వీరేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్ష

గట్టు: మండలకేంద్రంలోని జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీ చేశారు. బుధవారం మ్యాథ్స్, జువాలజీ , హిస్టరీ మైక్రో బయాలజీ ఒకేషనల్- పరీక్షకు 357 గాను 351 మంది విద్యార్థులు హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ పీ.శశిధర్ రెడ్డి , డిపార్మెంట్ ఆఫీసర్ కృష్ణ వర్ధన్, తెలిపారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



ధరూర్ : మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హరిజన్ చేరినందు బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ జిల్లా స్థాయి ప్రజా ప్రతినిధులుగా, ఉపాధ్యా యులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. అనంతరం ముగింపు సమావేశంలో పాఠశాల హెడ్ మాస్టర్ పి.రేవతి మాట్లాడుతూ విద్యార్థులు ఒకరోజు స్వయం పరిపాలనా దినోత్సవ వేడుకల లోనే కాకుండా నిత్యజీవితంలో కూడా ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత ఉద్యోగులుగా ఎదగ డానికి విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులునీలవతి, చంద్ర,విద్యార్థులు పాల్గొన్నారు.



గట్టు : మండలంలోని రాయపురం ప్రాథమిక పాఠశాలలో పాఠశాల హెడ్మాస్టర్ అశ్విని ఆధ్వర్యంలో పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు భోధించారు. కలెక్టర్గా మహేష్ , డీఈవోగా ఆకాష్ , ఎంఈఓ గా విష్ణు , హెడ్మాస్టర్‌గా ఐశ్వర్య , కొంతమంది విద్యార్థులు ఉపాధ్యా యులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అశ్విని పాఠశాల ఉపాధ్యాయులు వీరేష్, రాజు సాగర్, శ్రీనివాసులు, బుడ్డప్ప, రమేష్, శివ శంకర్,వీరేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాహిత్య ధ్రువతార..
గడియారం రామకృష్ణ శర్మ

- సమసమాజ సేవా ట్రస్ట్ నాయకులు



అలంపూర్ : తెలంగాణ సాహిత్య ధృవతార గడియారం రామకృష్ణ శర్మ అని సమ సమాజ సేవా ట్రస్ట్ నాయకులు అన్నారు. బుధవారం ఆలంపూర్ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట స్వాతంత్ర సమరయోధుడు కేంద్ర సాహిత్య ఆవార్డు గ్రహీత గడియారం రామకృష్ణ శర్మ 105 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమ సమాజ సేవా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ గడియారం రామకృష్ణ శర్మ 1919 మార్చి 6న జన్మించారని వితంతువు వివాహాలను ప్రోచాహించడమే కాకుండా తాను స్వయంగా వితంతువు ను వివాహం చేసుకొని అందరికీ ఆదర్శంగా నిలిచారని, తోటి బ్రాహ్మణులు వెలివేసిన లెక్క చేయలేదని అన్నారు. నైజాం ప్రభుత్వనికి వ్యేతిరేకంగా కర్నూల్ రేడి యో ద్వారా ప్రసంగాలు చేశారని, తెలుగు అంతరించి పోతుందనే భావనతో దేవులపల్లి రామానుజరావు తో కలిసి ఆంధ్ర సారస్వత పరిషత్ ను స్థాపించారు అని అన్నారు. ఆయన చేసిన సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి కేంద్ర సాహిత్య ఆవార్డు ఇచ్చిందన్నారు. ఆలంపూర్ లో హైస్కూల్ మ్యూజియం ఏర్పాటు కు కృషి చేశారని, ఆలంపూర్ తాలుకాను గద్వాలలో కలపడానికి చేసిన కుట్రను పసిగట్టి గద్వాలలో విలినమయ్యే ప్రతిపాదన రద్దు చేయించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నందు, వెంకటరామయ్య శెట్టి, జాన్సన్, రాజు, ఆశన్న, నరసింహ, మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదీవెన సభకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు



ఊట్కూర్‌లో..

ఊట్కూర్ : మహబూబ్ నగర్ పట్టణంలో బుధవారం సాయంత్రం జరిగిన ప్రజా దీవెన సభకు మండల కేంద్రమైన ఉట్కూర్ నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రత్యేక వాహనాలలో బయలుదేరారు. అలాగే మండలంలోని ఓబ్లాపూర్ గ్రామం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనంలో బయలుదేరారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు రవి కుమార్ లక్ష్మీకాంత్ రెడ్డి ఖుర్షద్ సాబ్ మోహన్ రెడ్డి కోఆప్షన్ మెంబర్ అబ్దుల్ రెహమాన్ మాజీ వార్డ్ మెంబర్ సమీ జగదీష్ గౌడ్ శివరామరాజు మల్లెపల్లి అశోక్ అర్సత్ అజీమ్ , స్థానిక మాజీ ఉప సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ గౌడ్ , అంజప్ప , నాయకులు , కార్యకర్తలు అభిమానుల ఉన్నారు.

మక్తల్ : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నాయకత్వంలో వంశీ చందర్ రెడ్డి నాయకత్వంలో మారుతి నగర్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజా దీవెన సభకు బయలుదేరారు. బోయ వెంకటేష్ టీవీ9 వెంకటేష్ పేట వెంకటేష్ లెఫ్టిన్ నరసింహ పేట వెంకటేష్ బంద్రపల్లి కురుమయ్య బండ గడ్డ ఆనందు కట్ట సురేష్ ఖాన్ దొడ్డి నరసింహ పర్దీపురం కేశవులు గుర్జాల నరసింహ పేట మౌనం బోయ దత్త బద్రి తదితరులు ఉన్నారు.

మరికల్ : మరికల్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల నుంచి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరిగిన పాలమూరు న్యాయ యాత్ర ముగింపు సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజా దీవెన సభకు కన్మనూరు , జిన్నారం, అప్పంపల్లి, పెద్ద చింతకుంట, కొత్తపల్లి, తీలేరు, పల్లె గడ్డ, ఇబ్రహీంపట్నం, మాధవరం, గున్ముక్ల, మంత్రునిపల్లి, తదితర గ్రామాల నుంచి భారీ ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు.



మక్తల్‌లో..



మరికల్‌లో..

తాగునీటి ఎద్దడిని తీర్చాలి : అదనపు కలెక్టర్



నారాయణపేటటౌన్ : వేసవిలో తాగునీటి ఎద్దడిని నివారించాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో వివిధ అంశాలపై మున్సిపల్ కమిషనర్లు సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో తాగునీటి సమస్య రాకుండా లేకుండా చూ డాలన్నారు. ప్రాపర్టీ టాక్స్ వెంటనే వసూలు చేయాలని ఆదేశించారు. విశ్వకర్మ పథకం క్రింద వచ్చిన దరఖాస్తుల వివరాలు పంపాలన్నారు. భవన నిర్మాణ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని లేని పక్షంలో తొలగిం చాలన్నారు. వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు తగు ప్రణాళికతో ముందుకు పోవాలని మునిసిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నడిగడ్డ హక్కుల పోరాట సమితి సమావేశం

ధరూర్ : కేటీ దొడ్డి మండలం చింతలకుంట గ్రామంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ పాల్గొని భవిష్యత్ కార్యాచరణ , రాబోయే స్థానిక, పార్లమెంటు ఎన్నికలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కమిటీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.